


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
## తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం 7, మార్చి 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-



# చెరువుల అభివృద్ధికి ఆటంకాలు తొలగిస్తాం

- పరిసరాలను ఆహ్లాదంగా మార్చుతాం
- కార్పొరేట్ సంస్థలు, స్థానికులు సహకారం అందాలి
- పర్యాటక ఆకర్షణగా చెరువుల అభివృద్ధి
- చెరువుల ఆక్రమణలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు
- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

అక్షర విజేత, హైదరాబాద్:

చెరువుల అభివృద్ధిలో ఎక్కడా ఆటంకాలు లేకుండా చూస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. నగరంలో చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పనులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. కార్పొరేట్ సంస్థలు సీఎస్ఆర్ నిధులను అందించి చెరువుల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అలాగే పరిసర ప్రాంతాల నివాసితుల్లో ఉన్నత వర్గాల వారు కూడా చేయూతనందించాలన్నారు.

-మిగతా2లో



# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

- కులగణన, ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్ల చట్టబద్ధతకు మంత్రివర్గ ఆమోదం
- మెట్రో రైల్ ఫేజ్-2, రీజనల్ రింగ్ రోడ్డు, మూసీ ప్రక్షాళన పై చర్చ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ,
- యాదాద్రి టెంపుల్ బోర్డు, హెచ్ఎండీఏ యాక్ట్ లో మార్పులు
- భూభారతి మార్గదర్శకాలు, మైనింగ్ యాక్ట్ పై చర్చ
- ఎక్సైజ్ పాలసీ మార్పులు, ధరల పెంపు పై ఎక్సైజ్ శాఖ నివేదిక
- ఎండోమెంట్ యాక్ట్ సవరణ, నూతన టూరిజం పాలసీ, ఎకో టూరిజం పై చర్చ
- ఇందిరా మహిళా శక్తి అమలు, మహిళా సాధికారత కోసం కొత్త విధానం
- తాగునీరు -సాగునీటి అవసరాలు, నూతన పెండింగ్ ప్రాజెక్టులపై చర్చ

వివరాలు 2లో..





# బ్యాంకులకు ఆర్బీఐ గుడ్‌న్యూస్

అక్షర విజేత, హైదరాబాద్:

బ్యాంకులకు ఊరటనిచ్చేలా ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకింగ్ వ్యవస్థలో రూ.2లక్షల కోట్లు తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తోంది. సెక్యూరిటీల కొనుగోలు, డాలర్-రూపాయి స్వాప్ వంటి చర్యల ద్వారా నెల రోజుల్లో రూ.1.9లక్షల కోట్లు తీసుకురావాలని భావిస్తోంది. అలాగే ఈ నెల 12, 18 తేదీల్లో రూ.లక్ష కోట్లకు సమానమైన ప్రభుత్వ సెక్యూరిటీలను కొనుగోలు చేయనుంది.



# సెమీ కండక్టర్స్ పరిశ్రమకు తెలంగాణ అనుకూలం

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

వివరాలు 2లో..

# నాలుగు లైన్ల రహదారి పనులకు డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపన

వివరాలు 2లో..



# 12వ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

అక్షర విజేత, హైదరాబాద్:

ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. ఫ్యూచర్ సిటీ బోర్డుకు సైతం మంత్రిమండలి ఆమోదం తెలిపింది. సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన నేడు జరిగిన కేబినెట్ భేటిలో పలు నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు. ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లుకు న్యాయ పరమైన చిక్కులు లేకుండా న్యాయ నిపుణుల సలహాలతో బిల్లు ముసాయిదాకు తుది మెరుగులు దిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ అధికారులను ఆదేశించారు.

-మిగతా2లో





# విద్యావంతులు, యువత బీజేపీ వైపే

- ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఎమ్మెల్సీ ఎన్నికలతో తేటతెల్లం
- ఈ విజయం బీజేపీకి తిరుగులేనిది
- సేవ్ తెలంగాణ.. సపోర్టు నినాదంతో ముందుకెళ్తాం
- నేను తాత్కాలిక అధ్యక్షుడిని మాత్రమే
- త్వరలో రాష్ట్రానికి కొత్త అధ్యక్షుడు
- స్పష్టం చేసిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

అక్షర విజేత, హైదరాబాద్:

ఉత్తర తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు బీజేపీకి పట్టం కట్టారని, ఈ విజయం తిరుగులేనిదని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఎంత ఉందో సీఎం రేవంత్ రెడ్డికి అర్థమై ఉంటుందన్నారు. రాష్ట్రంలో పాలకులు మారినా పాలనలో ఏ మాత్రం మార్పు లేదన్నారు.

-మిగతా2లో

# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

**అక్షర విజేత, హైదరాబాద్:**

సీఎం రేవంత్ అధ్యక్షతన కేబినెట్ సమావేశం దాదాపు 6 గంటల పాటు జరిగింది. సుదీర్ఘంగా సాగిన తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది.

**తీసుకున్న కీలక నిర్ణయాలు:**

రానున్న రోజుల్లో భారీగా జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు కేబినెట్ ఆమోదం.

నదీ జలాల అంశంపై ప్రత్యేక కమిటీ వేయాలని నిర్ణయం.

ముందుగా 10,950 విలేజ్ లెవెల్ ఆఫీసర్ పోస్టులు నియామకానికి గ్రీన్ సిగ్నల్.

కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలకు 217 పోస్టులు మంజూరు.

10 జిల్లా కోర్టుల్లో ఖాళీగా ఉన్న 55 ఉద్యోగాల భర్తీకి కూడా కేబినెట్ ఆమోదం.

ఉగాది నుంచి భూ భారతి అమలు చేయాలని నిర్ణయం.

ఫ్యూచర్ సిటీ కోసం కొత్త బోర్డు ఏర్పాటు.
30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి
ఫ్యూచర్ సిటీ కోసం 90 పోస్టులుకు ఆమోదం
వీణూ పరిధిలోకి 332 రెవెన్యూ గ్రామాలు
సెర్ప్, మెప్మా విలీనం
గ్రామపరిపాలన అధికారుల నియామకానికి ఆమోదం
ఒక్కో రెవన్యూ గ్రామానికి ఒక జీపీవో
యాదగిరి గుట్ట బోర్డుకు ఆమొదం
హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల నిర్వహణకు ఆమోదం
బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే బిల్లు ఆమోదం

రాయికుంటలో 100 పడలక ఆసుపత్రి
ఇందిరమ్మ మహిళ శక్తి మిషన్ 2025 పాలసీకి ఆమోదం
తెలంగాణ టూరిజం పాలసీకి ఆమోదం
పారాలింపిక్స్ పతక విజేత దీప్తికి ప్రభుత్వ ఉద్యోగం

## 12వ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

కొత్తగా 10,950 విలేజ్ లెవల్ ఆఫీసర్ పోస్టులు, కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలకు 217 పోస్టులు మంజూరు చేస్తూ కేబినెట్ తీర్మానం చేసింది. 10 జిల్లా కోర్టులకు 55 పోస్టుల మంజూరుకు ఆమోదం తెలిపింది..క్యాబినెట్ లో అసెంబ్లీ సమావేశాలపై చర్చ జరిగింది. త్వరలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. అసెంబ్లీ సమావేశ తేదీల ఖరారు అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.మార్చి 12 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఈ రోజు సమావేశమైన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.అసెంబ్లీ సమావేశాలు మార్చి 27వ తేదీ వరకూ కొనసాగనున్నాయి. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన కేబినెట్ భేటీ సుదీర్ఘంగా కొనసాగుతోంది. ఈ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారుమేడ్చల్ జిల్లాలోని మూడుచింతలపల్లి, ఎల్లంపేట్, అలియాబాద్ మండలాలను మున్సిపాలిటీలలో విలీన చేయాలని నిర్ణయించారు.. దీంతో పట్టణ జిల్లాగా మేడ్చల్ మారుతుంది. సెర్ఫ్, మెప్మా విలీనంకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.ములుగుతో పాటు మరికొన్ని గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలుగా మారిన నేపథ్యంలో.. గ్రామ పంచాయతీల జాబితా నుంచి ఆ గ్రామాలను తొలగిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది

తెలంగాణ క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకున్న మంత్రులు

ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదం

ఫ్యూచర్ సిటీ బోర్డుకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదం

నదీ జలాల అంశంపై ప్రత్యేక కమిటీ వేయాలని నిర్ణయం

ఉగాది నుంచి 'భూ భారతి' అమలు చేయాలని నిర్ణయం

10,950 విలేజ్ లెవెల్ ఆఫీసర్స్ పోస్టుల మంజూరుకు ఆమోదం

కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాలకు 217 పోస్టులు మంజూరు చేస్తూ నిర్ణయం

10 జిల్లా కోర్టులకు 55 పోస్టుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్

మార్చి 12 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంమార్చి 12 నుంచి 27 వరకూ కొనసాగనున్న తెలంగాణ అసెంబ్లీ..

# ఉచిత కంటి వైద్యం ప్రారంభం





**అక్షర విజేత కృష్ణ**

కృష్ణా మండలంలోని గుడెబల్లూరు గ్రామంలో రైతు వేదిక దగ్గర నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి మక్తల్ నియోజకవర్గం విద్య%ు%వైద్యానికి వెనుకబడిన ప్రాంతం ఇక్కడి ప్రజలు చాలా బీదరికానికి చెందినవారు , నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేటట్లు నిరంతరం శ్రమిస్తూ నేడు ఎమ్మెల్యే గారి సహకారంతో రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో కృష్ణ మండలం గుడెబల్లూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయింది, అని గౌరవ శాసనసభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కృష్ణ మండలంలోని పరిసర గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది, అని దాదాపుగా 250 మందికిపైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా120 మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది, ఎమ్మెల్యే ప్రసంగిస్తూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గంలో ప్రతి మండలంలో కంటి వైద్య శిబిరాలతో పాటు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందించడంలో తన వంతుగా సహకారాన్ని అందిస్తానని , ప్రతి ఒక్కరూ ఇట్టి ఉచిత వైద్య క్యాంప్ లను సద్వినియోగం పరుచుకోవాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది, సర్వేంద్రియానం నయనం ప్రధానం అనే మాటతో కంటి చూపు లోపం ఉన్నవారికి వయోవృద్ధులైనటువంటి వారికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ కంటి ఆపరేషన్ తో పాటు ఉచితంగా మందులు, అద్దాలను అందించడం జరుగుతుందని ఈ సందర్భంలో తెలపడం జరిగింది, ఇట్టి క్యాంపును ఏర్పాటు చేసి విజయవంతం చేసిన డాక్టర్ వాకిటి శ్రీహరి సేవా సమితి బృందాన్ని అభినందించడం జరిగింది, అదేవిధంగా క్యాంప్ కు సహకరించిన రామ్ రెడ్డి లయన్స్ వైద్య నిపుణులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీలత , సత్యం గౌడ్ ,ఎంపీవో , ఎ ఓ పోలీస్ శాఖ ,పంచాయతీ సెక్రెటరీ , పంచాయతీ వర్కర్స్ కు%ు% కృష్ణ మండలం గుడేబల్లూరు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభినందించడం జరిగింది, ఇట్టి క్యాంప్ లో పాల్గొన్న నాయకులు రాజప్ప గౌడ్, చంద్రకాంత్ గౌడ్, గణేష్ కుమార్, కృష్ణమూర్తి, శ్రీహరి సేవా సమితి సభ్యులు ఏ. రవికుమార్, నూరుద్దీన్, హుసముద్దీన్, బోయ నరసింహ, సర్ఫరాజ్, సురేష్, కృష్ణ మండలం నాయకులు నాగేందర్ ,నారాయణ, నాగప్ప, గుండప్ప, విజయ్ గౌడ, నాగేశ్వరరావు, వెంకటేష్, తమప్ప, కృష్ణ మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రెండు ఎమ్మెల్సీ గెలవడంతో బిజెపి సంబరాలు

**అక్షర విజేత, మోర్తాడ్**

: ఉపాధ్యాయ పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను బిజెపి విజయం సాధించిందని మోర్తాడ్ మండల బిజెపి అధ్యక్షులు పుప్పల నరేష్ ఆధ్వర్యంలో గురువారం బిజెపి నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎంఎస్సీ స్థానాన్ని భారతీయ జనతా పార్టీకి కట్టబెట్టడం తెలంగాణ ప్రజలు మార్పులు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని నిలువెత్తు నిదర్శనం అని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకోని స్థితిలో ఉందని రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను నెరవేస్తుందని నమ్మకం ప్రజలు లేదని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి సాధించి తీరుతుందని ఉద్దేశంతోనే ప్రజలు బిజెపిని స్వాగతిస్తున్నారని ఈ విజయం పట్ల నరేంద్ర మోడీకి తెలంగాణ ప్రజానీకానికి తరపున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో కూడా భారతీయ జనతా



పార్టీ అన్ని నాలను కైవసం చేసుకుని తీరుతుందని ప్రజల ఆదరణ బిజెపి పార్టీపైనే ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భోగ దేవేందర్ తీగల రమేష్ రెడ్డి సాయన్న సాగర్ మోహన్ గంగారెడ్డి జెడి చిన్నారెడ్డి ప్రకాష్ రాము గౌడ్ లక్ష్మీ నరసయ్య శేఖర్ దేవేందర్ గంగారెడ్డి సాగర్ శశి వెంకటేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యావంతులు, యువత బీజేపీ వైపే

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, ప్రజలకిచ్చిన వాగ్దానలను ఇప్పటి వరకు సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోలేదని మండిపడ్డారు. అసలు రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడుపుతున్న సీఎం రేవంత్‌ను ఎవరూ పట్టించుకోవడం లేదని వ్యాఖ్యనించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఏ స్థాయిలో ప్రజా వ్యతిరేకత ఉందో ఎమ్మెల్సీ ఎన్నికలతో తేటతెల్లమైందన్నారు. ప్రజలు ఇచ్చిన విజయంతో తమపై బాధ్యత మరింత పెరిగిందన్నారు.

**సేవ్ తెలంగాణ-సపోర్ట్ బీజేపీ**

ఇక నుంచి తాము 'సేవ్ తెలంగాణ -సపోర్ట్ బీజేపీ' నినాదంతో ముందుకెళ్తామని కిషన్‌రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం పక్కా అని జోస్యం చెప్పారు. ఇకనైనా తెలంగాణ లో డబుల్ ఇంజిన్ సర్కార్ రాకపోతే పరిస్థితులు దయనీయంగా మారే అవకాశం ఉందని అన్నారు. మూడు ఎమ్మెల్సీ స్థానాలకు గాను రెండింటిని కైవసం చేసుకున్నామని.. తెలంగాణ యువత, టీచర్లు తమపై పూర్తి నమ్మకం ఉంచి తమ అభ్యర్థులను ప్రత్యర్థుల అంచనాలకు అందకుండా గెలిపించడం సంతోషదాయకమని అన్నారు. తాను మళ్లీ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేసే ఛాన్స్ లేదని స్పష్టం చేశారు. త్వరలోనే తెలంగాణకు కొత్త అధ్యక్షుడు వస్తారని.. ప్రస్తుతం తను పార్టీ తాత్కాలిక అధ్యక్షుడిగానే కొనసాగుతున్నానని కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు.

# చెరువుల అభివృద్ధికి ఆటంకాలు తొలగిస్తాం

నానక్‌రామ్ గూడలోని ఖాజాగూడ పెద్ద చెరువుతో పాటు.. నెక్నాంపూర్‌లోని ఇబ్రహీంబాగ్ చెరువును హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖాజాగూడ చెరువు అభివృద్ధిలో తలెత్తిన ఇబ్బందులను ఈ సందర్భంగా అక్కడ పనులు చేపట్టిన ఎన్ఎస్ఎల్ ఇన్‌ఫ్రా, దివ్యశ్రీ ఇన్‌ఫ్రా ప్రతినిధులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.అక్కడికక్కడే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి.. చెరువులోకి మురుగు నీరు చేరకుండా కాలువ డైవర్షన్ పనులు చేపట్టాలని సూచించారు.పర్యాటకంగా ఎంతో ప్రాముఖ్యతను సంతర్శించుకునేలా ఈ చెరువు పరిసరాలను అభివృద్ధి చేయాలని.. ఇందుకు పర్యటకాభివృద్ధి సంస్థ కూడా భాగస్వామ్యం కావాలని.. పర్యటనలో ఉన్న ఆ సంస్థ ఏజీఎం వరప్రసాద్‌కు కమిషనర్ సూచించారు.నెక్నాంపూర్లోని ఇబ్రహీంబాగ్ చెరువు ఆక్రమణలను ఇటీవలే తొలగించామని.. ఇప్పటికే ఈ చెరువును కొన్ని సంస్థలు దత్తత తీసుకున్నాయని.. ఈ పనులు వేగంగా జరగాలని కమిషనర్ రంగనాథ్ సూచించారు.దుర్గం చెరువు, ఖాజాగూడ చెరువు, మల్కం చెరువు, ఫిలింనగర్ చెరువుల నుంచి వరద నీరు ఇబ్రహీంబాగ్ చెరువుకు చెరేదని స్థానికులు, అధికారులు తెలిపారు. నివాస ప్రాంతాలు పెరిగిపోవడంతో ఈ చెరువులు, నాళాలు మురుగుతో నిండిపోయాయని స్థానికులు కమిషనర్‌కు చెప్పారు.మురుగు నీటిని డైవర్ట్ చేసి ఇబ్రహింబాగ్ చెరువును కాపాడలని స్థానికులు కమిషనర్‌ను కోరారు. మురుగు కంపుతో పాటు.. దోమలతో ఇబ్బందులు పడుతున్నామన్నారు.ఇబ్రహీంబాగ్ చెరువులోకి మురుగు చేరకుండా.. నాలాలను డైవర్ట్ చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. కాలువల డైవర్షన్‌తో పాటు.. ఎస్‌టీపీలు ఏర్పాటుకు, సుందరీకరణ పనులకు స్థానికుల నుంచి కూడా సహకారం అందాలని కమిషనర్ కోరారు.చెరువుల ఆక్రమణలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని.. చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పనులు పూర్తయితే ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని కమిషనర్ చెప్పారు. అల్కాపూరి కాలనీ, వెసెల్లా మెడోస్, ఈవీవీ కాలనీ ఇలా చెరువుపై భాగంలో ఉన్న ప్రాంతావారికి ఇబ్రహీం చెరువు ఆహ్లాదాన్నిస్తుందన్నారు.

# సెమీ కండక్టర్స్ పరిశ్రమకు తెలంగాణ అనుకూలం

**అక్షర విజేత, హైదరాబాద్:**

మినిస్టర్ క్వార్టర్స్‌లో "ఎన్ఎక్స్‌పీ సెమీ కండక్టర్స్" ప్రతినిధులతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమావేశమైయ్యారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కంపెనీ ప్రతినిధులను మంత్రి కోరారు. సెమీ కండక్టర్స్ తయారీ పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలను కంపెనీకి వివరించారు. 2030 నాటికి భారతదేశంలో సెమీ కండక్టర్ల పరిశ్రమ మార్కెట్ విలువ 100 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

**ఏ1 సిటీలో భాగస్వామ్యం కావాలి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత్య ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయబోతున్న ఏ1 సిటీలో భాగస్వామ్యం కావాలని కంపెనీ ప్రతినిధులను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో ఉన్న ప్రతిభావంతమైన మానవ వనరులను వినియోగించుకోవాలని చెప్పుకొచ్చారు. స్కిల్ యూనివర్సిటీ నిర్వహణలో భాగస్వామ్యం అయి.. సెమీ కండక్టర్ల పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య మానవ వనరులను తయారు చేయాలన్నారు. సెమీ కండక్టర్స్ తయారీకి సంబంధించిన యూనిట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతినిధులను ఐటీ కోరారు. హైదరాబాద్‌లోని స్టార్టప్‌లు, యూనివర్సిటీలు, పరిశోధనా సంస్థలతో కలిసి పని చేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

# నాలుగు లైన్ల రహదారి పనులకు డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపన

**అక్షర విజేత, ఖమ్మం**

ఖమ్మం జిల్లాలోని ముదిగొండ మండల కేంద్రం నుంచి వల్లభి వరకు 5 కిలోమీటర్లు (ముదిగొండ పట్టణ పరిధిలో) ప్రస్తుతం ఉన్న రెండు లైన్ల రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిధులతో రహదారి విస్తరణతో పాటు డ్రైనేజ్, ఫుట్ పాత్ నిర్మాణ పనులు చేపట్టనున్నారు.ఇందుకు గాను 28కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆ పనులకు ముదిగొండ మండల కేంద్రంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# మామడ లో బీజేపీ నాయకుల విజయోత్సవ ర్యాలీ



**అక్షరవిజేత మామడ**

మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ మామడ మండల అధ్యక్షుడు బత్తుల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు నిర్వహించడం జరిగింది. ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ మెదక్ ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులు మల్కా కొమురయ్య ,(ఉపాధ్యాయ) చిన్న మైల్ అంజి రెడ్డి (పట్టభద్రుల) ఎమ్మెల్సీ గెలుపు విజయోత్సవ సంబరాలు మామడ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకుల విజయోత్సవ సంబరాలు జరపడం జరిగింది కార్యక్రమంలో మామడ మండల అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి చిన్న లింగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నరసయ్య మండల ప్రధాన కార్యదర్శి లింగం యాదవ్ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి,సురేందర్ ఆశన్న,పవన్,నరేష్,అశోక్ యాదవ్ శ్రీనివాస్,అశ్విన్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల పై అవగాహనా సదస్సు



**అక్షర విజేత, మోర్తాడ్ :**

కమ్మర్ పల్లి మండలంలోని నాగపూర్ గ్రామంలో ఎంపీడీఓ రాజు శ్రీనివాస్ గ్రామ ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లపై గురువారం అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించిన విషయం విధితమే. ఇందులో భాగంగానే నాగపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మార్కింగ్ లబ్ధిదారులు ఎంపిక తదితర అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా బాలికల పాఠశాలను పరిశీలించిన అధికారులు



**అక్షర విజేత, మోర్తాడ్**

మండల కేంద్రంలోని కస్తూర్బా బాలిక పాఠశాలను తాసిల్దార్ ఆంజనేయులు ఎంపీడీవో రాజు శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బాలికలకు ప్రీ ఫైనల్ ఎగ్జామినేషన్ జరగడంతో వారు పరిశీలించారు. పాఠశాలలో ఫిర్యాదు బాక్సులను తెరిచి అందులో ఫిర్యాదు లేకపోవడంతో అనంతరం మధ్యాహ్న భోజనం కూడా పరిశీలించి స్టాక్ రికార్డు అధికారులు పరిశీలించారు పదవ తరగతి పరీక్షల్లో బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూబా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ

**అక్షర విజేత, మోర్తాడ్**



మోర్తాడ్ మండల కేంద్రంలోని సిపిఐ ఎం ఎల్ ఆధ్వర్యంలో గురువారం సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సభ పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కిషన్ మాట్లాడుతూ ఈనెల తొమ్మిదవ తేదీన అమరుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల తొమ్మిది తేదీన ఖమ్మం జిల్లా రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఆయన ఆశ సాధనాలను గుర్తు తెచ్చుకొని ముందుకు సాగాలని అవసరం ఉందని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ మోర్తాడ్ మండల నాయకులు దశరథ్ దయాల్ సింగ్ మాజిత్ గొల్ల భూమన్న శ్రీనివాస్ గజానంద్ నాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ ఎరువులతో రైతులకు మేలు




**అక్షర విజేత, మోర్తాడ్**

సేంద్రియ ఎరువులను వినియోగించడం ద్వారా భూసారం కాపాడడం తోపాటు రైతులకు ఎన్నో రకాల మేలు చేకూరుస్తుందని ఐకెపి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మారుతి పేర్కొన్నారు. గురువారం కమ్మర్పల్లి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు రసాయనిక ఎరువులను వాడడం వల్ల ప్రతి ఏటా భూసారం తగ్గిపోతోందని దీంతో రాబోయే రెండు మూడు తరాల్లో వ్యవసాయానికి ఉపయోగపడే భూమి ఎక్కడా లేకుండా పోతుందని అప్పుడు తిండి గింజలు కూడా దొరకడం కష్టమవుతుందని అన్నారు.భూసారాన్ని పరిరక్షించుకోవాలంటే కృత్రిమ రసాయన ఎరువుల వాడకాన్ని దశలవారీగా పూర్తిగా తగ్గించాలని హితవు పలికారు. ఇందులో భాగంగా మన పూర్వీకులు ఆచరించిన సాంప్రదాయ సేంద్రీయ ఎరువులను వాడితే భూసారం ని కాపాడుకోవడం తోపాటు పంట దిగుబడి సైతం ఊహించని రీతిలో పెరుగుతుందని అన్నారు. సేంద్రియ ఏరువుల వాడకంతో పండించిన పంట ఉత్పత్తి లను భుజించడం వల్ల ఆరోగ్యాలు సైతం మెరుగుపడతాయని ఆసుపత్రి ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని అన్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరు ఏదో ఒక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారని ఇందుకు రసాయన ఎరువులతో కూడిన పంట ఉత్పత్తులను భుజించడం వల్లనే ఈ అనారోగ్యాలు వస్తున్నాయని అన్నారు. సేంద్రియ ఎరువులను పూర్తిగా పశువుల పేడ, చెరువుల లో లభించే నల్ల మట్టి, నట్టలతో తయారుచేసిన కాంపోస్టు ఎరువులతో కలిపి రూపొందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో మహిళా రైతులతో రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా బాల్కొండ నియోజకవర్గ పరిధిలో రైతు ఉత్పత్తి దారుల సమాఖ్య కూడా ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. మహిళా సమాఖ్యల ద్వారా సేంద్రియ ఎరువుల విక్రయం. అయితే సేంద్రియ ఎరువులు రైతులకు అందుబాటులో ఉండడం లేదని ఇది గుర్తించి బాల్కొండ మహిళా రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువులను ఉత్పత్తి చేసి, ఉత్పత్తి దారులతో సమన్వయం చేసి ఔత్సాహిక రైతులకు నేరుగా గ్రామానికి సేంద్రీయ ఎరువులను డెలివరీ ఇచ్చేలా ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు.అవసరమైన రైతులకు మహిళా సమాఖ్యల ద్వారా నాణ్యమైన సేంద్రియ ఎరువులను అందించడం జరుగుతుందని ఈ మేరకు ఐకెపి సిబ్బంది వివోఏలు మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మహిళ రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

స్త్రీనిధి అండ్ బ్యాంకు రుణాల రికవరీ 100 శాతం సాధించాలి

2024-25 ఆర్థిక సంవత్సరం ఈ నెలతో ముగుస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా కలెక్టర్ మరియు డిఆర్డిఏ పిడి ల సూచనలతో జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో స్త్రీనిధి మరియు బ్యాంకు లింకేజీ రుణాల బకాయిల రికవరీ కొరకు స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుందని ఐకెపి కమ్మర్పల్లి మండల ఏపీఎం కుంట గంగాధర్ వెల్లడించారు. మరో ఐదు రోజుల్లో అన్ని రుణాల రికవరీ 100 శాతం సాధించేందుకు సీసీలు వివోఏలు మహిళా సమాఖ్య సీనియర్ ఓబిలతో కలిసి కృషి చేయాలని ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తోపాటు ఇటు జిల్లా అధికారుల నుంచి ఖచ్చితమైన ఆదేశాలను సర్కులర్ రూపంలో జారీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. కమ్మర్పల్లి మండలంలో రికవరీ 97 శాతం ఉందని దీనిని 100 శాతం చేయడానికి ప్రతి ఒక్క సిబ్బంది కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫాం ఏపీయం రవి కుమార్, బాల్కొండ మహిళ ఉత్పత్తిదారుల సమాఖ్య చైర్మన్ గంగాలక్ష్మి, డైరెక్టర్ చౌట్పల్లి గంగమ్మ, సీసీలు రవికుమార్ నవీన్ కుమార్ భాగ్యలక్ష్మి, ప్రియ, అలేఖ్య స్త్రీనిధి సహాయ మేనేజర్ రేణుక, ఆపరేటర్ అనసూయ వివోఏలు తదితరులు పాల్గొన్నారు.




# గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి పిల్లలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి

**పిల్లల, మహిళల రక్షణకు మేమున్నామని పూర్తి నమ్మకం, భరోసా కల్పించాలి**
**హాట్ స్పాట్స్ రోజుకు మూడు నాలుగు సార్లు సందర్శించాలి**
**ఫిర్యాది బాక్సులో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి**
**హాట్స్పాట్స్ పై నిఘా మరింత పెంచాలి**



**అక్షర విజేత సిద్దిపేట**

పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ షీటీమ్,భరోసా, స్నేహిత సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. షీటీమ్ సిబ్బంది మీ సహాయం కోరి వచ్చే మహిళలు పిల్లల పట్ల గోప్యత పాటించాలని సూచించారు. సంబంధిత ఏసీపీలు వారానికి ఒక రోజు షీ టీమ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై మానిటర్ చేయాలని సూచించారు. షీ టీమ్స్ మరింత సిబ్బందిని కేటాయించాలని ఎస్బి ఇన్స్పెక్టర్కు సూచించారు.

స్కూళ్లకు కాలేజీలకు వెళ్లినప్పుడు పిల్లల యొక్క మానసిక పరిస్థితి గురించి అంచనా వేసి వారికి అర్థమయ్యే భాషలో మాట్లాడి వారి యొక్క బాగోగులు తెలుసుకోవాలని ఉపాధ్యాయులు పిల్లల పట్ల ప్రవర్తిస్తున్న తీరును పిల్లలను అడిగి తెలుసుకోవాలని సూచించారు.

మహిళలకు, ఆడపిల్లలకు షీటీమ్ రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలి. స్కూల్ లలో కాలేజీలలో షీటీమ్ ప్రోగ్రాం అయిపోయిన తర్వాత సంబంధిత టీచర్లతో మరియు పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలి.సంబంధిత స్కూల్ టీచర్లు కూడా స్కూల్ కు వచ్చే అమ్మాయిలలో ఏమైనా ప్రవర్తనలో మార్పు వస్తే వెంటనే సంబంధిత షీటీమ్ సిబ్బందికి తెలియపరచాలి. వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్ రీల్స్ తదితర సోషల్ మీడియాలను చూడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలి.ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ అమ్మాయిల విషయంలో ఏదైనా సంఘటన జరగకముందే సంఘటన జరగకుండా కౌన్సిలింగ్ చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. అమ్మాయి ల మైండ్ సెట్ మారే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు.

యుక్త వయసులో తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తును అందాకారం లోకి నెట్టేస్తాయి. షీటీమ్ భరోసా సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ఫోక్సో కేస్ స్టడీ లను తెలియపరచి అవగాహన కల్పించాలని సూచించారు. ఈవిటీజింగ్ జరిగే హాట్స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రతిరోజు స్కూల్లో కాలేజీలు తదితర ప్రాంతాలలో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి మహిళల భద్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. హాట్స్పాట్ పరిసర ప్రాంతాల లో షీటీమ్ కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేయాలని మహిళా ఇన్స్పెక్టర్ దుర్గా కు సూచించారు.

షీటీమ్ జిల్లా నెంబర్, మరియు షీటీమ్ సిబ్బంది నెంబర్లు కాలేజీలు స్కూల్ ల వద్ద పిల్లలకు కనబడే విధంగా చిన్న చిన్న బోర్డ్స్ ఏర్పాటుచేయాలని తెలిపారు.అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా దేవాలయాలు, కోమటి చెరువు, పాండవుల చెరువు, ఆక్సిజన్ పార్క్, రాజీవ్ పార్క్, అర్బన్ పార్క్, బస్టాండ్ల వద్ద, స్కూల్లో కాలేజీల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. భరోసా సెంటర్ సిబ్బంది కూడా తరచుగా షీటీమ్ కార్యక్రమంలో పాల్గొని మైనర్ అమ్మాయిలకు అందిస్తున్న సేవలు గురించి వివరించాలని సూచించారు.

ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.మైనర్ అబ్బాయిలు అమ్మాయిలు కనబడితే కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు.కౌన్సిలింగ్ నిర్వహించే సమయంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం హాట్స్పాట్ వద్ద విసిబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలని కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడు డివిజన్ల షీటీమ్ సిబ్బంది, సిద్దిపేట భరోసా సెంటర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని పాఠశాలల ప్రచార బోర్డులను తొలగించాలి

**అక్రమంగా అడ్మిషన్లు చేపడుతున్న పాఠశాలలను సీజ్ చేయాలి**

**ఐసా విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఎంఈవోలకు వినతి**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా అనుమతులు లేని ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు ఏర్పాటు చేసిన ప్రచార బోర్డులను తొలగించాలని, అక్రమంగా అడ్మిషన్లు చేపడుతున్న పాఠశాలలను సీజ్ చేయాలని ఏఐఎస్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాలా ఎంఈవోలకు వినతి పత్రం అందజేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మండల విద్యాధికారులకు జిల్లా విద్యాధికారి నోటీసులు జారీ చేసినా ఎంఈవోలు ఎలాంటి నోటీసులు ఇచ్చే అవసరం లేదని అదేవిధంగా వ్యవహరిస్తున్నారన్నారు. తమ విద్యార్థి సంఘం ఫిర్యాదు చేసినా తర్వాత స్టేట్మెంట్ ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటివరకు ప్రెసిడెన్సీ ఆరావళి క్యాంపస్ కు సంబంధించి రూరల్ ఎంఈఓ కు వస్తుంది కానీ ఇప్పటివరకు హోల్డింగులు తీపిచ్చినటువంటి పరిస్థితి కనబడడం లేదన్నారు. చాలా మట్టుకు ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు ఆన్లైన్లో చలాన్లు కట్టినవి కొన్ని అయితే, ఫైలు పెట్టినవి మరికొన్ని ఉన్నాయని, రిజెక్ట్ అయినవి కూడా ఉన్నాయన్నారు. అలాగే ఒకే భవనంలో రెండు స్కూల్లో నడుస్తున్నటువంటి ఎన్ఆర్ఎస్, ఇంపల్స్ లాంటి స్కూల్లో కూడా ఉన్నాయన్నారు. 10 పర్మిషన్ లేని స్కూల్లో లిస్ట్ ని సౌత్, నార్త్ ఎంఈఓ లకు ఐసా విద్యార్థి సంఘంగా ఇవ్వడం జరిగిందన్నారు. అప్ గ్రేడ్ కి పెట్టుకున్నటువంటి పాఠశాలలు కూడా అనుమతులు రాకుండానే పైతరగతులకు అడ్మిషన్లు చేస్తున్నాయని, అదే విధంగా చలాన్లు కట్టిన వారు ఎలాంటి ఫైలు పెట్టకుండానే వారి స్కూల్ ల పేర్లను పబ్లిసిటీ చేస్తూ విద్యార్థుల వద్ద ఫోన్ల ద్వారా అడ్మిషన్లు చేపడుతున్నారని అదేవిధంగా ఫైల్ రిజెక్ట్ అయినటువంటి వాళ్ళు కూడా పర్మిషన్లు ఉన్నాయని విచ్చలవిడిగా విద్యార్థులకు అడ్మిషన్లు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి పర్మిషన్లు లేకుండా అడ్మిషన్లు చేయడం వల్ల విద్యార్థులు వాళ్ళు తల్లిదండ్రులు ఆ విద్యా సంవత్సరం నష్టపోయి సర్టిఫికెట్లు రాక ఇబ్బందులకు గురవుతారన్నారు. ప్రైవేట్ పాఠశాలలు తమ భవనాల అనుమతుల కోసం ఎంఈవోలు డిఈవో కార్యాలయంలో పంపామని పాఠశాలల యజమానులు ప్రచారం చేసుకుంటూ అక్రమ అడ్మిషన్లకు పాల్పడుతున్నారన్నారు. తక్షణమే వాటిని సీజ్ చేయాలని లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని అన్నారు.

# ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో 240 సైలెన్సర్ల ధ్వంసం



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్రవాహనాలకు సైలెన్సర్లను ఏర్పాటు చేసి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నద్విచక్ర వాహనదారులపై కొరడా ఝుళిపించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ లో ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, సిఐ ప్రసాద్ ల ఆధ్వర్యంలో వాహనాల సైలెన్సర్లను స్వాధీనం చేసుకున్నా వాటిని రోడ్డు రోలర్ తో తొక్కించారు. మొత్తం 240 సైలెన్సర్లను ధ్వంసం చేయించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ నారాయణ మాట్లాడుతూ గత రెండు మూడు నెలల నుండి వాహనాల తనిఖీలు చేస్తూ సైలెన్సర్ లను తొలగించి వారిపైన చర్యలకు ఆదేశించామని,ఇక ముందు ఎవరైనా యువకులు ద్విచక్ర వాహనాలకు ప్రత్యేక సైలెన్సర్ లు అమర్చిన,షోరూం ల యజమానులకి,మెకానిక్ దుకాణల యజమానులకు,వాహనదారుల పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ 9వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి



మార్చి 9న ఖమ్మంలో జరిగే కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ 9వ వర్ధంతిసభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని కోటగల్లిలోని ఎన్.ఆర్ భవన్ లో వర్ధంతిసభ పోస్టర్లను విష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ భారత విప్లవోద్యమంలో 50 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపి,అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించిన ఘనత కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)కు ఉందన్నారు. కామ్రేడ్ రవన్న సుదీర్ఘకాలం ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడన్నారు. గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో లక్షలాది ఎకరాల పోడు భూములను గిరిజనులు,నిరుపేద గిరిజనేతరకు సాధించడంలో రవన్న పాత్ర క్రియాశీలకమైందన్నారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించడంలో కామ్రేడ్ రవన్న మార్గదర్శకత్వం అపూర్వమైంద న్నారు. రష్యా తరహా పెట్టుబడిదారీ దేశంగా మన దేశముందని ,భారతదేశంలో విప్లవం విజయవంతం కావాలంటే ఈ మారిన పరిస్థితి అనుగుణంగా పార్టీ కార్యక్రమం,పంథా,నిబంధనావలిని మార్చుకోవాలని సిద్ధాంతికరించిన నాయకుడన్నారు. భారతదేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని ఆశించారని,తద్వారానే విప్లవం విజయవంతం అవుతుందని కామ్రేడ్ రవన్న సిద్ధాంతికరించారన్నారు. నేడు దేశంలో మనవాద,మతోన్మాద ఫాసిజం అత్యంత ప్రమాదంగా మారిన నేపథ్యంలో శ్రామిక,కష్టజీవుల సమైక్య,బలమైన ఉద్యమ నిర్మాణాలు అత్యంత ఆవశ్యకమన్నారు. కామ్రేడ్ రవన్న 9వ వర్ధంతి సభను పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 9న ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామన్నారు. కామ్రేడ్ రవన్న వర్ధంతి సభను విప్లవాభిమానులు, పార్టీ శ్రేణులు,ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి ఎం.వెంకన్న,సహాయ కార్యదర్శి సాయన్న,పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కె.సంధ్యారాణి,నాయకులు అమూల్య,లలిత,గంగాధర్ పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

**మొదటి రోజు 420 మంది విద్యార్థులు గైర్హాజరు**

**జిల్లాలో తొలి మాల్ ప్రాక్టీస్ కేసు**

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలిపారు. గురువారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ భాష సబ్జెక్టతో పరీక్ష లు రాశారని, వారిలో 420 విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. ఒక విద్యార్థి చీటీ లు రాయగా పట్టుకుని మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశామని అన్నారు. దీంతో జిల్లాలో తొలి మాల్ ప్రాక్టీస్ కేసు నమోదైందని తెలిపారు. మొత్తం జిల్లాలో 15,923 మంది విద్యార్థులకు గాను16,343 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలియజేశారు. మొత్తం 97.4 శాతం విద్యార్థులు పరీక్షలు రాయగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించామని తెలియజేశారు. జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను 49 పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేశారు. నిజామాబాద్ ఖిల్లా బాలుర జూనియర్ కళాశాల – బీ సెంటర్ లో ఓ విద్యార్థి చీటీలు రాస్తుండగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం పట్టుకుని మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేసింది. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు తాను ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లు, హై పవర్ కమిటీ, బల్క్ అధికారి, కస్టోడియన్లు తనిఖీ చేసి పర్యవేక్షణ చేసారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు. జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ నిజామాబాద్ పట్టణంలోని ఖిల్లా బాలుర జూనియర్ కళాశాల ఏ సెంటర్, బి సెంటర్ , నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, కంటేశ్వర్ లోని ఎస్సార్ జూనియర్ కళాశాలలను, రవి , కాకతీయ జూనియర్ కళాశాల ఏ సెంటర్, బీ సెంటర్, మహిళా కాకతీయ జూనియర్ కళాశాలలను తనిఖీ చేసి సమీక్షించారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 6మందికి రూ.8,500/- వేల జరిమానా

అక్షర విజేత సిద్దిపేట

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 06 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా గురువారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు,న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 06 మందికి ? 8,500/–వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## న్యాయవాదుల సంబరాలు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ నియోజవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మల్కా కొమురయ్య , పట్టభద్రుల నియోజకవర్గం లో ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమలై అంజిరెడ్డి గెలుపొందిన నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా బీజేపీ లీగల్ సెల్, న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో జిల్లాకోర్టు చౌరస్తాలో టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యయ నిరుద్యోగ యువత పట్ల నిర్లక్ష్య వైఖరికి నిరసన వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉత్తర తెలంగాణ ప్రజలు తీర్పునిచ్చి భాజపా పై విశ్వాసం తెలియజేశారని అన్నారు. దేశ వ్యాప్తంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలవుతున్న ప్రగతి పథకాలు ప్రజలకు చేరువవతున్న తీరుకు స్పందించిన ప్రజలు భాజపా కు అనుకూలంగా సంఘటితం అవుతున్నారని తెలిపారు. తెలంగాణలో ప్రజలు భాజపా పట్ల విశ్వాసాన్ని చూపారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు భాజపా నాయకత్వంలో ఉన్నప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతాయని జగన్ పేర్కొన్నారు.దేశానికి నూతన జవసత్వాలు అందించి ప్రగతి పథకాలకు నూతన ఒరవడిని మోడీ తీర్చిదిద్దారని అభివర్ణించారు. భాజపా కు అండదండలు అందించిన ఉపాధ్యాయ పట్టభద్రుల ఓటర్లందరికి ప్రజలకు జగన్ అభివాదాలు తెలియజేశారు. రాబోవు రోజులలో రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు కార్యక్రమంలో న్యాయవాదులు బిట్ల రవి ,పిల్లి శ్రీకాంత్,విఘ్నేష్ పడిగేల వెంకటేశ్వర్, అంజలి, లక్మన్ రాజు,యాదగిరి,కేశవరావు, నారాయణ దాసు,అనిల్ వి మ్ మహేష్, దిలీప్, అవుల నారాయణ, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# 8న జాతీయ లోక్ అదాలత్

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల




అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి

ఈ నెల 8న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల తెలిపారు. గురువారం జిల్లాకోర్టు ప్రాంగణంలోని న్యాయసేవ సదన్ లో విలేకరుల సమావేశంలో ఆమె సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి తో కలిసి మాట్లాడారు. ప్రజలందరికి న్యాయవిజ్ఞానాన్ని అందించడంలో సంస్థ తనవంతు కృషి చేస్తున్నదని అన్నారు.పొక్సో క్రిమినల్ కేసులలో బాధితులకు ఆర్థికంగా అండగా నిలిచామని పేర్కొన్నారు. హత్యకేసులలో తల్లిదండ్రులను కోల్పోయిన బాలలకు ఆర్థిక పరిహారాన్ని అందించి వారి భవిష్యత్తు భద్రతకు భద్రమైన పునాధిని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. జాతీయ న్యాయసేవ ప్రాధికార సంస్థ నాల్సా ప్రోత్సహం,ప్రేరణ నే స్పూర్తిగా నిలిచిందని అభివర్ణించారు. మహిళ సాధికారతకు సంస్థ చేదోడుగా నిలిచిందని అన్నారు. జిల్లాలో బాలికల స్వయం భద్రతకు బాటలు వేశామని, ఆత్మరక్షణకు అవసరమైన మేరకు శిక్షణ ఇప్పించడం న్యాయసేవ సంస్థ కీర్తికిరీటంలో కలికి తురాయిగా నిలిచిపోతుందని జిల్లాజడ్జి అభిలషించారు.రాజీపద్ధతిన రాజీపడదగిన క్రిమినల్ కేసులు,అన్ని రకాల సివిల్ దావాలు వీలైనంత వరకు జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కారం అయ్యే విదంగా కృషి చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశానుసారం లీగల్ అవేర్ నెస్,మాడ్యూల్ క్యాంప్ లను జిల్లా అధికార యంత్రాంగం సహకారంతో విజయవంతంగా నిర్వహించినట్లు తెలియజేశారు. శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

## రోడ్డు ప్రమాదం లో వ్యక్తి దుర్మరణం

అక్షర విజేత నందిపేట్ :



నిజామాబాదు జిల్లా డొంకేశ్వర్ మండల్ బుధవారం రాత్రి అన్నారం కమాన్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో బాదుగుణ చిన్నారెడ్డి అనే వ్యక్తి తన మోటార్ సైకిల్ పైన డొంకేశ్వర్ నుండి అన్నారం వైపు వెళ్తుండగా ఎదురుగా అన్నారం నుండి డొంకేశ్వర్ వైపు వస్తున్న హార్వెస్టర్ను నడుపుతున్న డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న బాదుగుణ చిన్నారెడ్డిని ఢీకొనగా చిన్నారెడ్డికి తలకు చాతి భాగంలో బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందగా మృతుడి తమ్ముడు బాదుగుణ దేవారెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు హార్వెస్టర్ డ్రైవర్ అయినా బల్వీందర్ సింగ్ పంజాబ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ ఐ ఎమ్ చిరంజీవి పేర్కొన్నారు.

# అక్రమ రవాణా చేస్తున్న 40 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యంను పట్టుకున్న పోలీసులు





అక్షర విజేత సిద్ధిపేట

చిన్నకోడూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లారం ఎక్స్ రోడ్ వద్ద అశోక్ లీలాండ్ వాహనం టీజీ 07 టి -0468 లో వానరాశి రాజు తండ్రి శ్రీనివాస్, వయస్సు 23 సంవత్సరములు, నివాసం సిద్దిపేట పట్టణం అతను ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని పట్టుకొనగా చిన్నకోడూర్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.అక్రమంగా దాచిపెట్టిన 12 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యం సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చిన్నకోడూర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సికింద్లపూర్ గ్రామంలో ఆనరాశి సంపత్, ముక్కర నరసయ్య ఇంటిలో ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా దాచిపెట్టినారని నమ్మదగిన సమాచారం రాగా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు చిన్నకోడూర్ పోలీసులు సంయుక్తంగా వెళ్లి 12 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యం పట్టుకున్నారు.చిన్నకోడూర్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన,చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం,గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గ్రామాలలో, పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన మరియు మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# జిల్లాలో విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలి

## వేసవిలో ఎలాంటి విద్యుత్ ఇబ్బందులు తలెత్తదు

## మిన్ పూర్ విద్యుత్ సబ్ స్టేషన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



అక్షరవిజేత,పాపన్నపేట

వేసవిలో నిరంతరం విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.

గురువారం పాపన్నపేట మండలం మిను పూర్ సబ్ స్టేషన్ ను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.మెదక్ జిల్లాలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ తీసుకుంటున్న చర్యలు హర్షనీయమని కలెక్టర్ ప్రశంసించారు.కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో మిన్పూర్ 220/132 కెవి సబ్ స్టేషన్ ను విద్యుత్ శాఖ ఎస్ఈ శంకర్ సంబంధిత విద్యుత్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా లో రానున్న వేసవిలో డిమాండ్ కు అణుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తి చేయడంతో పాటు సరఫరా వ్యవస్థను మెరుగుపరచడంలో విద్యుత్ సంస్థలు ఎంతో ప్రగతిని సాధిస్తున్నాయని కితాబిచ్చారు. పాపన్నపేట మండలం మిన్పూర్ 220/132 కె వి సబ్ స్టేషన్ ద్వారా జిల్లాలో 33/11 కె వి, 18 సబ్ స్టేషన్లకు నిరంతరాయంగా సరఫరా చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు చేపట్టాలని సూచించారు.విద్యుత్ బ్రేకర్లను పరిశీలించారు. సంబంధిత రికార్డులను, విద్యుత్ యూనిట్ల వాడకాన్ని చూశారు. వ్యవసాయ రైతుల అబిప్రాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. లో-వోల్టేజీ సమస్య లేకుండా గ్రామాల్లో విద్యుత్ సరఫరా సక్ర మంగా ఉండేలా చూడాలన్నారు. గ్రామాల్లో పర్యటించి విద్యుత్ సరఫరా పై స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు . సానుకూల స్పందనతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది విధుల్లో అలసత్వం వహించకూడదన్నారు. విద్యుత్ కు సంబంధించిన ఫిర్యాదులు వస్తే తక్షణమేపరిష్కరించాలన్నారు. వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలుచేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడినా వెంటనే 1912 కు టోల్ ఫ్రీ నెంబర్ కు విద్యుత్ వినియోగదారులు ఫోన్ చేసే విధంగా ప్రజలకు ఈ నెంబర్ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ బాషా, సబ్ డివిజనల్ ఏఈ శ్రీనివాస్ సంబంధిత అధికారులు,

సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.





# నవోదయ విద్యాలయానికి స్థల పరిశీలన

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్



అక్షర విజేత గరిడేపల్లి

గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ ప్రాంతాన్ని, నవోదయ విద్యాలయం కొరకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్. గురువారం మధ్యాహ్నం 1:00 నుండి 3 గంటల వరకు మండుటెండలో రెవెన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ గడ్డిపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 57ను పరిశీలించారు. అన్ని హంగులతో ప్రభుత్వం 20 ఎకరాలలో నూతనంగా నిర్మించ దాల్చిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని టెండరు ప్రక్రియ, నవోదయ విద్యాలయం కొరకు 30 ఎకరాల స్థలాన్ని కలెక్టర్ తేజస్ పరిశీలించారు. ఇంటిగ్రేటెడ్ రేషన్షియల్ స్కూల్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు అనుకూల వాతావరణం తదితరాంశాలను పరిశీలించారు. టిడబ్ల్యూఐడీసీ ఇంజనీర్ అధికారి రమేష్ ను సమగ్ర వివరాలతో నివేదిక పంపాలని రెసిడెన్షియల్ స్కూలుకు మంచి రహదారి నిర్మాణానికి వివరాలు పంపాలని, ఈఈ రమేష్ కు తెలిపారు నవోదయ విద్యాలయానికి 30 ఎకరాల స్థల సేకరణ పనులు జరుగుతున్నావని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు టెండర్ పక్రియలో ఉన్నావని రెసిడెన్షియల్ స్కూలుకు గడ్డిపల్లి నుండి పొలాల మధ్యలో ఉన్న రోడ్డును అలాగే చిన్న గార కుంట తండా నుండి ఉన్న రోడ్డుని కలెక్టర్ రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు, తాసిల్దార్ కవిత, సర్వేయర్ భాస్కర్, ఆర్ ఐ రాంబాబు,అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.



# నిజామాబాద్ జిల్లా అభివృద్ధి ప్రదాత సుదర్శన్ రెడ్డి

## దిగజారుడు మాటలతో ఎంపీ పదవిని అపహాస్యం చేస్తున్న ఫేక్ డిగ్రీ అరవింద్

## ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరదబట్టు వేణు రాజ్



అక్షర విజేత , నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాద్ జిలాల్లో తెలంగాణ యూనివర్సిటీ , త్రిబుల్ ఐటీ కాలేజ్ బాసర్, మెడికల్ కాలేజ్, ప్రభుత్వ ఆసుపత్రి అనేక అభివృద్ధి పథకాలను అందించింది నిజామాబాద్ జిల్లా అభివృద్ధి ప్రదాతగా మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి నిలిచారని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరదబట్టు వేణు రాజ్ అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పైన బిజెపి నాయకుడు నిజామాబాద్ ఎంపీ అరవింద్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు.

జవహర్ నవోదయ మంజూరు విషయమై మా ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి పై దిగజారుడు మాటలు మాట్లాడిన నిజామాబాద్ ఎంపీ అరవింద్ పార్లమెంట్ సభ్యుడు అనే విషయం మర్చిపోయి సభ్యత సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని బాధ్యతాయుతమైన పదవిలో ఉండి పెద్దలను ఎలాగా గౌరవించాలి తెలియని సంస్కారహీనుడు ఎంపీ అరవింద్ అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎంపీ అరవింద్ లాగా ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చి ఫేక్ ఫేక్ డిగ్రీలతో గెలిచే నాయకుడు సుదర్శన్ రెడ్డి కాదని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజల గుండెల్లో అభివృద్ధి ప్రదాతగా పేరు సంపాదించుకున్న వ్యక్తి సుదర్శన్ రెడ్డిని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్నప్పుడు జిల్లా అభివృద్ధి కోసం అనేక రకాల ప్రాజెక్టులను తీసుకురావడం జరిగిందని, మీరు మాత్రం ఎంపీగా గెలిచి పెద్దపల్లి నిజామాబాద్ రైల్వే లైన్ తోపాటు మాధవ నగర్ బ్రిడ్జి, మామిడిపల్లి బ్రిడ్జిలను ఏళ్ల తరబడిగా పెండింగ్ లో పెట్టారని కొన్ని ఏళ్లుగా వాటి పనులు ఇంకా పూర్తి కాకపోవడం ఎంపీ అరవింద్ చేతగానితనానికి నిదర్శనం అని ఆయన అన్నారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎలాగైతే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ ప్రక్షాళన, హైడ్రా, ఇతర ప్రాజెక్టులకు అడ్డు పుల్ల వేస్తున్నారని ప్రజలు గ్రహించడంతో దిక్కుతోచని స్థితిలో బిజెపి రాష్ట్ర నాయకత్వం జిల్లాలో ఆయా ఎమ్మెల్యేల పై విష ప్రచారం చేయాలని వారి ఎంపీలను ఎమ్మెల్యేలను నాయకులను ఆదేశించిందని అందులో భాగంగానే ఎంపీ అరవింద్ సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి ని టార్గెట్ చేశారని జవహర్ నవోదయ జిల్లాకు మంజూరు చేసినట్టే చేసి దానిని కాంగ్రెస్ నాయకులు కావాలని దానిని అడ్డుకుంటున్నారని విష ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని కానీ అభివృద్ధికి అడ్డుపడే వ్యక్తి సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి కాదని అలాంటి నీచ సంస్కృతి కిషన్ రెడ్డిది, బిజెపి పార్టీ ది అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరందీప్, కాంగ్రెస్ నాయకులు కిరణ్ రెడ్డి,ఎన్ ఎస్ యు ఐ నాయకులు శివ. సాయికిరణ్, హరీష్, నరందీప్, సందీప్ ,కౌశిక్, అభిలాష్, రాహుల్, జాన్, రేవంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి రఘునందన్ రావుతో కొండపోచమ్మ జలాశయానికి నీరు విడుదల



అక్షర విజేత గజ్వేల్ :

మర్కూక్ మండల కేంద్రంలో ఉన్న కొండపోచమ్మ సాగర్ లోకి నీటిని విడుదల చేసి సాగర్ నుండి కాలువల సహాయంతో శ్రీగిరిపల్లి,అంగడి కిష్టాపూర్,చేబర్తి చుట్టూ ఉన్న భూములకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకున్న ప్రభుత్వం.

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను కలసి వినతి పత్రం అందజేయడం వల్ల ఎంపీ రఘునందన్ రావు సానుకూలంగా స్పందించి ఈఎల్ సి అధికారులకు ఫోన్ చేసి ఎట్టి పరిస్థితుల్లో కోనాపూర్ పంప్ హౌస్ నుండి కొండపోచమ్మ సాగర్ లోకి నీటిని విడుదల చేయాలని మాట్లాడడం జరిగింది. అందుకు అధికారులు స్పందించి గురువారం రోజున శ్రీగిరిపల్లి అంగడి కిష్టాపూర్ చేబర్తి,కాలువలో నీటిని నింపి రైతులను రైతులను ఆదుకున్నారు. నీరు విడుదలైన సందర్భంగా రైతులు గంగా మాతల్లికి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టి



ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునాథరావుకు, ప్రభుత్వానికి, కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల కార్యదర్శి కొండ బాలకృష్ణ,మండలం బిసి మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి ఇతర మత్తుపదార్థాల పై ప్రత్యేక నిఘా



అక్షర విజేత సిద్ధిపేట

వన్ టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హెూటల్స్, పాన్ షాప్స్ కిరాణా షాపులలో ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా సిద్ధిపేట పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.డాగ్ స్క్వాడ్ సిబ్బంది, సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గృహెూపకరణాల తయారీలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం




అక్షర విజేత గజ్వేల్:

గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగాధిపతి కార్యశాల కన్వీనర్ డాక్టర్.జె.ఉమారాణి,కో కన్వీనర్ పి.జ్యోతి ఆధ్వర్యంలో గృహెూపకరణాల తయారీలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ఒకరోజు కార్యశాలలో భాగంగా గృహనిర్వహణకు సంబంధించిన వస్తువులను తయారు చేయు విధానము మరియు వాటికి అవసరమైన వస్తువులను వాటిని ఎంత పరిమాణంలో ఉపయోగించాలి అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా ఫినాయిల్,ఫ్లోర్ క్లీనర్,లిక్విడ్ సోప్,డిటర్జెంట్, రూమ్ ఫ్రెష్నర్,హ్యాండ్ వాష్ వంటి ఉత్పత్తులను ఎలా తయారు చేయాలి అనే విషయాన్ని పి.జయంతి (సేవా భారత్ సంస్థ ప్రతినిధి ) ప్రయోగాత్మకంగా చేసి చూపించారు.ఈ కార్యశాల కన్వీనర్ డాక్టర్ జె.ఉమా రాణి విద్యార్థినులు ఈ వర్క్ షాప్ ద్వారా యువ ఎంటర్ ప్రైనర్లుగా ఎదగాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ కమలా క్రిస్టియాన,పి శ్రీలత,ఐక్యూఏసి కోఆర్డినేటర్ ఎంఎం లక్ష్మి,అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.జయరాజు,అధ్యాపక అధ్యాపకే తర బృందం మరియు అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మోటార్ సైకిళ్లు దొంగతనం కేసులో పరారీలో ఉన్న నిందితుడు అరెస్ట్



అక్షర విజేత సిద్ధిపేట

సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ కేసు వివరాలు తెలియపరుస్తూ నిందితుని వివరాలు మహంకాళి లక్ష్మణ్/ రాజు తండ్రి పోచయ్య, వయస్సు 26 సంవత్సరాలు, గ్రామం ఇర్కోడ్, మండలం సిద్దిపేట.గతంలో బైక్ దొంగాతనాల కేసుల్లో రిమాండ్ కి పంపిన ఆస సుదర్షన్ నిందితుడితో కలిసి పలు బైక్ లు దొంగతనాలు చేయడంలో ఆస సుదర్శన్ కూ సహకరించిన పై నిందితుడు గురువారం రోజు అందాజ 12:30 గంటల కు సిద్దిపేటలోని వ్యవసాయ మార్కెట్ యార్డు కామన్ దగ్గర సిద్దిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ సిబ్బంది కనకరాజు,ప్రశాంత్,సుధాకర్ రెడ్డి లతో కలిసి నిందితుడిని పట్టుకొని విచారించగా అతను ఆస సుదర్శన్తో కలిసి పలు మోటార్ సైకిళ్ళు దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నాడు.పై నిందితుని వద్ద ఉన్న మోటార్ సైకిల్ హైదరాబాద్ మధుర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం చేసిన బ్లాకు కలర్ పల్సర్ బైక్ నెంబర్, టి ఎస్ 09 ఈ ఎన్ 1424, గల దానిని స్వాధీనం చేసుకొని పై నిందితున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.



# మృతుడి కుటుంబానికి అర్థికసాయం

బిఆర్ఎస్ బీసీ సెల్ మర్కూక్ మండల అద్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్



అక్షర విజేత గజ్వేల్ :

మర్కూక్ మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన నాళపల్లి పెంటయ్య (86) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ బీసీ సెల్ మర్కూక్ మండలాద్యక్షులు ,సిద్దిపేట జిల్లా ముదిరాజ్ మహా సభ సంఘం ఉపాద్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మర్కూక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ తో కలసి అర్థికసాయం అందజేశారు . ఈ కార్యక్రమంలో దామరకుంట మాజీ సర్పంచ్ మాధరి గాయిత్రి బాల్ నర్సయ్య, నాయకులు బి. రాజు,మాదరి రాజు,లింగయాదయ్య,తదితరులున్నారు.

# గిరిజన ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేసిన సంఘ సేవకులు! తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా!!

అక్షర విజేత, శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని నాను తాండకు చెందిన తేజవత్ లక్ష్మణ్ లక్ష్మి కూతురు పూజ వివాహానికి ప్రముఖ సంఘాసేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధులనుండి పుస్తె మెట్టలు అందజేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ ఆడపడుచు వివాహాలకు నాకు తోచిన సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందజేస్తానని అన్నారు . ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ ,తాజా మాజీ ఉప సర్పంచ్ రాజపేట పద్మ వెంకటేష్, మాజీ సర్పచ్ అశోక్, మాజీ వార్డు సభ్యులు పోచా గౌడ్ , వంజరి కొండల్, ముయ్యాడి సింహం, దర్శన్ , సాధక్ మోహన్ నాయక్, సురేష్ నాయక్ ,కిషన్ నాయక్ , బాల్ సింగ్ నాయక్, మరియు పబ్బామహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# యువత అడుగులు కమలం వైపు : చల్ల శ్రీలతరెడ్డి





అక్షర విజేత గరిడేపల్లి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంపై నమ్మకంతో గరిడేపల్లి మండలం వెల్దండ గ్రామ యువకులు సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. బీజేపీలో చేరిన యువతకు ఎమ్మెల్సీ విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా గరిడేపల్లిలో కాషాయ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా శ్రీలతరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, యువత బీజేపీలో చేరుతున్నారని, అధికార పార్టీ చేస్తున్న అవినీతి, దోపిడీ పాలనకు వ్యతిరేకంగా రాబోయే రోజులలో మరింత మంది భారతీయ జనతా పార్టీలోకి చేరడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.బిఇట్టి కార్యక్రమంలో బిజెపి పార్టీ గరిడేపల్లి మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు, బిజెపి జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయంతో చిగురుమామిడిలో బీజేపీ సంబరాలు

**ప్రజలు బీజేపీ నీ ఆదరిస్తున్నారు**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డి**



అక్షర విజేత: చిగురుమామిడి

కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజి రెడ్డి విజయం సాధించడంతో చిగురుమామిడి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ బీజేపీ పార్టీకి ఓటు వేసి ఆదరించిన చిగురుమామిడి మండల పట్టభద్రుల కు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ గెలుపులో క్రియాశిలకంగా పనిచేసిన మండల బీజేపీ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ విచ్చలవిడిగా డబ్బులు పంచి ప్రలోభ పెట్టాలని చూసిన కానీ పట్టభద్రుల బీజేపీ పార్టీకే పట్టం కట్టారనీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలను ప్రజలు తిరస్కరించి నరేంద్ర మోడీ పాలనను విశ్వశిస్తున్నారని తెలంగాణలో రానున్నది డబుల్ ఇంజన్ సర్కారేనని తెలిపారు

గెలిచిన రెండు ఎమ్మెల్సి ఎన్నికలకు గత నెల రోజులుగా కరీంనగర్ కేంద్రంగా కర్త కర్మ క్రియ అన్ని తానై కార్యకర్తలకు ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేసి నూతన ఉత్తేజాన్నినింపిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్ మాజీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్,అచ్చ రవీందర్,గునుకూల మధుసూదన్ రెడ్డి,బుద్దర్తి మహేందర్,కంది శంకర్ గర్ధసు సతీష్, లొకిని ఆంజనేయులు,పేందోట రఘునాథ్ చారీ,పడాల శ్రీనివాస్ ,బుర్ర శ్రీనివాస్, గొల్లపల్లి సదాచారి, సంధవేణి బాలయ్య ,చెరకు రాజయ్య, నక్క రాజేందర్, తులైల వెంకటేష్, పెంద్యాల రాజేందర్, బరిగేలా మోహన్,రాజిరెడ్డి శ్యమకూర శేఖర్ రెడ్డి, ఆకుల అజయ్, నడిగోట్టు కిరణ్,మామిడి రమేష్, కన్నం శ్రీనివాస్, నిమ్మ రమాకాంత్ ,గుళ్ళ సంపత్ ఎన్నం సంతోష్, దొంత కరుణాకర్ ,పొన్నం శ్రీకాంత్,పోలోజు వెంకటస్వామి,మళ్ళం సతీష్ ,గుళ్ళ సంతోష్, ఆరేళ్ల శ్రీనివాస్, కానవేణి రజనీకాంత్ ,బండి సందీప్ సిద్దెంకి అనిల్,కొయ్యాడ నాగర్జున్, బోయిని సందీప్, జూపాక రాకేష్, శరత్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ విజయోత్సవ సంబరాలు

బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి





అక్షర విజేత గజ్వేల్ :

భారతీయ జనతా పార్టీ బలపరిచిన కరీంనగర్, మెదక్,ఆదిలాబాద్, నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి భారీ విజయోత్సవ సంబరాలలో భాగంగా గురువారం రోజు కుకునూరుపల్లీ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో బానసంచాలు కాల్చి,మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా అనుముల సంపత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి భారతీయ జనతా పార్టీనీ కుకునూరుపల్లి మండలంలోని గ్రామాలలో మరింత బలపరుస్తామని ఆత్మ విశ్వాసం వ్యక్తం చేశాడు.ఈ కార్యక్రమం లో కౌన్సిల్ మెంబర్ గౌరారం క్రిష్ణ ,జనరల్ సెక్రెటరీలు దాసరి స్వామీ, రెడ్డమైన నాగరాజు ఉపాధ్యక్షులు బోనాల రాజు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఏలేశ్వరం నాగరాజు, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు డాకూరి కుమారస్వామి, యువ మోర్చ మండల అధ్యక్షుడు ఈసాల నవీన్ మరియు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో ఓ యజ్ఞంలా కోటి తలంబ్రాల దీక్ష

ప్రతి భక్తునిలో రామనామం ఉప్పొంగి పోతుంది.
రాములోరి కల్యానానికి 250కిలోల గోటి తలంబ్రాలు
సిద్ధం చేపిస్తున్న అధ్యక్షులు రామకోటి రామరాజు



అక్షర విజేత గజ్వేల్ :

భద్రాచల సీతారాముల కళ్యానానికి గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్పంతో గ్రామ గ్రామాన కోటి తలంబ్రాల దీక్షను అద్భుతంగా నిర్వహిస్తుంది సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వారు ప్రతి భక్తుడు కూడా రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి వాటిని తలంబ్రాలుగా మార్చి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు కి అక్కడే అందజేస్తున్నారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయినా మేము భక్తితో ఓలిచి అందిస్తున్న మా తలంబ్రాలు భద్రాచల సీతారాముల పాదాల వద్దకు చేరడం మేము చేసుకున్న ఎన్నో జన్మల పుణ్యఫలం అని భక్తులు ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు.ఈ సంవత్సరం భద్రాచల సీతారాముల కల్యానానికి 250 కిలోల గోటి తలంబ్రాలను అందించాలనే దృఢ సంకల్పంతో మేము నిర్వహిస్తున్న ఈ మహాయజ్ఞంలో ప్రతి భక్తుడు పాల్గొంటున్నారని సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు తెలిపారు. గోటి తలంబ్రాలు కావలసిన వారు రామకోటి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.



# ఏడాదిలోనే రేవంత్ సర్కార్‌పై ప్రజా వ్యతిరేకత

**సమిష్టి కృషితోనే బీ జే పీ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు. ఇదే స్ఫూర్తితో స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం. బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి.**



అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :

కాంగ్రెస్ అభ్యర్థి ఎన్ని కోట్లు ఖర్చు పెట్టిన మేధావులు నమ్మలేదని నీతికి,నిజాయితీకి బీజేపీ అభ్యర్థులకు పట్టం కట్టారని ఏడాదిలోనే రేవంత్ సర్కార్ పై ప్రజా వ్యతిరేకత ఏర్పడిందని బీ జే పీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి అన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయం లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో బూత్ కార్యకర్తలు, నాయకులు, ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయడం వల్లే గెలుపు సాధ్యమైంది అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది కానుందన్నారు. కేంద్రం లో నరేంద్ర మోదీ ప్రభుత్వం పైన విశ్వాసం తో ఇందూరు జిల్లా నుంచి అత్యధిక మెజార్టీ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తి తో రాబోయే ఎన్నికలలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మమ్మల్ని ప్రతి రోజు ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యే లు ధన్ పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి ఎప్పటికప్పుడు పార్టీ పనులను పర్యవేక్షించి ఈ గెలుపు లో కీలకంగా పనిచేయడం జరిగిందన్నారు. ఈ గెలుపు లో అర్వింద్ ధర్మపురి కృషి మరువలేనిదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఆ పార్టీ నాయకులే డబ్బుల కోసం ఎంత హింసించారో నిన్నటి వీడియో తో అర్థం అయిందన్నారు. కేంద్రం లో అభివృద్ధి పనులతో రాష్ట్ర%శీ% లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నిజామాబాద్ జిల్లా నరేంద్ర మోదీ అడ్డా అని మరోసారి రుజువైందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు అభివృద్ధి మీద దృష్టి పెట్టి పని చేయాలనీ హితవు పలికారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయ డంక మోగిస్తుందన్నారు. ఇదే విధమైన పని తీరు తో మా కార్యకర్తలం కలిసికట్టుగా పనిచేస్తామని అన్నారు. ప్రజలు బీజేపీ ని నమ్ముతున్నారని తెలంగాణ గడ్డ మీద కమలం జెండా ఎగురేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, పోతనకర్ లక్ష్మి నారాయణ, జిల్లా అధికార ప్రతినిధి బుసాపూర్ శంకర్, రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి, జిల్లా కార్యాలయ కార్యదర్శి బద్దం కిషన్, కార్పొరేటర్లు మెట్టు విజయ్, మండల అధ్యక్షులు గడ్డం రాజు, ఇప్పకాయల కిషోర్, ఆనంద్ రావు,మల్లేష్ గుప్తా,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదల నరేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అమందు విజయ్ కృష్ణ, బీజేవైఎం నాయకులు వినోద్ రెడ్డి, దేవా నాయక్,నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలిచిన సందర్భంగా శివంపేటలోబీజేపీ శ్రేణులు విజయోత్సవాలు!!



అక్షర విజేత ,శివంపేట.

ఇటీవలే జరిగిన కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించిన సందర్భంగా ఈరోజు శివ్వంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకోవడం జరిగింది. అనంతరం బీజేపీ మండల అధ్యక్షులు పెద్దపులి రవి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండల్ రావు, ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ అశోక్ సాదుల మాట్లాడుతూ దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా గల్లీ నుంచి ఢిల్లీ వరకు భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం జరుగుతుందని అలాగే రేపు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గ్రామ గ్రామాన కాషాయం జెండా ఎగరేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, మాజీ సర్పంచులు ఆంజనేయులు చారి, గోప్యా నాయక్, దుబ్బ శేఖర్, బిజేవైయం అధ్యక్షుడు భాస్కర్, కుమార్ గౌడ్, షాబర్తి గిరి, ప్రభు, సురేష్, యస్.టి మోర్చ మండల అధ్యక్షులు భాస్కర్, సుధాకర్, నాగరాజు, రత్నకర్, క్రిష్ట, సంజీవులు, రమేష్, ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతలమయమైన రహదారి కి మరమ్మత్తులు..

లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ఇంచార్జ్ బానోత్ నరేష్ నాయక్...



అక్షర విజేత, కొనరావుపేట / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

కొనరావుపేట మండలంలోని నిమ్మపల్లి, దేవుని తండా నుండి అజ్మీర తండా వరకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయమవడంతో వానదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీన్ని గమనించిన లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ఇంచార్జ్ బానోత్ నరేష్ నాయక్ ట్రాక్టర్ల సాయంతో మట్టిని పోయించి రోడ్డుకు మరమత్తులు చేయించారు. రోడ్డుకు మరమ్మత్తులు చేయించడం పట్ల వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ బానోత్ నరేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జి బానోత్ నరేష్ మాట్లాడుతూ ఇప్పటికైనా ఆర్ అండ్ బీ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పెండింగ్ లో ఉన్న డబుల్ రోడ్డును పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు కిషన్ నాయక్, మోహన్ నాయక్, అమృత్ లాల్, సంతోష్ నాయక్, బిక్కు నాయక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి..

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ...
పెండింగ్ రహదారుల మరియు భవనాల పనుల పురోగతి పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్...

అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :



జిల్లాలో పెండింగ్ రహదారుల మరియు భవనాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెండింగ్ రోడ్లు మరియు భవనాల పనుల పురోగతి పై ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో రోడ్లు, భవనాల శాఖ పరిధిలో 12 రోడ్లు, 8 భవనాలు (వైద్య కళాశాలతో సహా), 7 బ్రిడ్జిల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు భవనాల శాఖ పరిధిలో పెండింగ్ రహదారి పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణ పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపు ఏదైనా తాత్సారం ఉంటే వివరాలు అందించాలని, ప్రభుత్వానికి లేఖ రాసి బిల్లుల చెల్లింపు త్వరగా జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో జరుగుతున్న ప్రతి రోడ్డు నిర్మాణ స్థితిగతుల గురించి వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటిని వేగవంతంగా పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ప్రస్తుతం త్వరగా పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చే రోడ్డు నిర్మాణ పనులు ప్రాధాన్యతతో చేపట్టాలని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులకు ఎక్కడ ఇసుక సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని, నాణ్యత ప్రామాణాలతో చేపట్టాలని అన్నారు. వీర్నపల్లి దగ్గర పాఠశాల సమీపంలో సి.సి రోడ్డు నిర్మాణానికి అవసరమైన ఇసుక కేటాయింపులు చేయాలని కలెక్టర్ సంబంధిత తహసిల్దార్ కు చరవాణిలో ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కోడ్ కూడా ముగిసిందని అవసరమైన ప్రతిపాదనలు తయారు చేసి పనులు వెంటనే జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.కాంట్రాక్టర్లతో చర్చలు జరిపి పనులు క్షేత్రస్థాయిలో త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని అన్నారు. డిఎంఎఫ్ టి పరిధిలో పెండింగ్ లో ఉన్న బిల్లుల వివరాలను సమర్పించాలని, వెంటనే చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 166 కోట్లతో చేపట్టిన వైద్య కళాశాల పనులు పురోగతిలో ఉన్నాయని వీటిని నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. వేములవాడ ఆలయ అభివృద్ధి పనులు, అన్నదాన సత్రం, ఎల్లారెడ్డిపేట మండలంలోని వీర్నపల్లి వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ముస్తాబాద్ మండలంలో తహసిల్దార్ కార్యాలయం నిర్మాణం, కోర్టు భవనాల నిర్మాణ పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ వెంకట రమణయ్య, డిఈ లు శాంతయ్య, కిరణ్ కుమార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## చాకలి మల్లెయ్య కూతురు మహేశ్వరి వివాహానికి ఆర్థిక సహాయం ! శివంపేట పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి !!



అక్షర విజేత, శివంపేట.

శివంపేట్ మండల కేంద్రంలోని పాంబండ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చాకలి మల్లెయ్య కూతురు మహేశ్వరి వివాహానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన శివంపేట్ పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి విషయం తెలుసుకొని వారి కుటుంబానికి గ్రామస్తుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మైసయ్య యాదవ్, తాటికొండ నరసింహ గౌడ్, మన్నే లక్ష్మణ్, తూప్రాన్ వీరేష్, అక్కమేల్ల యాదగిరి యాదవ్, పెద్ద గోల నారాయణ అక్కమేల్ల చిన్న మల్లేశా, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ విజయంపై బిజెపి నాయకుల సంబరాలు..



అక్షర విజేత, చందుర్తి / రాజన్న ప్రతినిధి :

పట్టభద్రుల ఎమ్మెల్సీ విజయంపై చందుర్తి మండల కేంద్రంలో గురువారం బిజెపి నాయకులు సంబరాలను జరుపుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించడం పట్ల చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి మండల బిజెపి అధ్యక్షులు మోకిలే విజేందర్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి సంబరాలను చేసుకున్నారు. ఈ సందర్భంగా విజయం సాధించిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పని చేసిన బిజెపి కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ..

అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :



ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో గురువారం సిరిసిల్ల పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని అన్ని గదులను సందర్శించి, పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు. ఎంత మంది హాజరు.. గైర్హాజరు అయ్యారనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. అనంతరం సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు కలిసి తనిఖీ చేశారు. ప్రతీ గదిని సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

## నేడు గురు పీఠంలో ,శ్రీ షిరిడి సాయినాధ మూలమంత్రంతో చేసే హవనము హెూమము ప్రత్యేక పూజలు!!

శ్రీ గురు పీఠం ఫౌండర్ అండ్ చైర్మన్,హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్దగోని జిన్నారం శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో!!

అక్షర విజేత, శివంపేట.



శివంపేట్ మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో ఉదయం శ్రీ గురు పీఠం లో నిర్మాణం అవుతున్న శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో గాయత్రి సహిత, మన్య సూక్త సహిత శ్రీ దత్త హెూమము శ్రీ సాయినాథ హెూమము నిర్వహించబడును. వంశీకృష్ణ, సతీష్ శర్మ ఆధ్వర్యంలో హవన కార్యక్రమం నిర్వహించబడును. ఈ హెూమం యొక్క ముఖ్య ఉద్దేశం సర్వజనులు దినదిన ప్రాపంచిక కార్య కళాపాలలో నిమగ్నమై మాటిమాటికి మలినమవుతారు. అట్టి మలినాన్ని తొలగించుటకు సర్వరోగ నివారణ, సర్వ బాధ నివారణ, పోగొట్టుకున్న వస్తువులు దొంగిలించబడిన ధనము లేక వస్తువుల తిరిగి పొందుటకు, దరిద్ర నివారణ, సంతాన భాగ్యం కోసం, సౌభాగ్యం కోసం, రుణ బాధల విరుగుడు కోసం, సర్వ పాప నివారణ కొరకు, శ్రీ దత్తాత్రేయుని అనుగ్రహం కొరకు, ఉన్నత విద్యా కోసం, విద్యార్థులు తమ తమ విద్యలలో విజయం సాధించుటకు, సర్వకష్ట నివారణకు, శత్రభాధ నివారణకు, శ్రీ దత్తాత్రేయ స్వామి మూలమంత్రం మరియు శ్రీ షిరిడి సాయినాథ మూలమంత్రంతో చేసే హవనము నూటికి నూరు శాతం ఫలితాలను ఇస్తుంది. ఆసక్తి గల భక్తులు హెూమములో పాలుపంచుకోవడానికి సాంప్రదాయ దుస్తుల్లో రావలసినదిగా కోరుచున్నాము. ఉదయము 9: 30కు శ్రీ దత్తాత్రేయ స్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా అభిషేక అర్చన అనంతరం హవనం ప్రారంభవుతుంది. కావున భక్తులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకుని శ్రీ దత్తాత్రేయ మహాస్వామి మరియు శ్రీ షిరిడి సాయినాధుని కృపకు పాత్రులు కాగలరని శ్రీ గురు పీఠం ఫౌండర్ అండ్ చైర్మన్ హైకోర్టు సీనియర్ న్యాయవాది ప్రముఖ సంఘ సేవకులు పెద్దగోని జిన్నారం శివకుమార్ గౌడ్ కోరారు .